1 YEAR HAPPY WORK ANNIVERSARY...
షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
సంపుటి : 2 సంచిక : 46 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 5 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 46 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 5 january 2025 PAGES : 8 PRICE : 5/-

## ప్రధాని మోదీ అప్పుడే వైజాగ్‌లో అడుగుపెట్టాలి

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- స్టీల్ ప్లాంట్ కష్టాలను గట్టెక్కించేందుకు సుమారు రూ.20వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని కేంద్రం తక్షణమే క్లారిటీ ఇవ్వాలని డిమాండ్




**అమరావతి**

ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుతో కేంద్ర ప్రభుత్వం ఇంకా చెలగాటం ఆడుతూనే ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసే కుట్రలకు ఆజ్యం పోస్తూనే ఉందని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని కేంద్రం తక్షణమే క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ, కూటమి పార్టీ నాయకులు క్లారిటీ ఇవ్వాలన్నారు. %బూ×బూ%లో విలీనం చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వెంటనే విడుదల చేయాలన్నారు. ఆర్థికంగా స్టీల్ ప్లాంట్ కష్టాలను గట్టెక్కించేందుకు సుమారు రూ. 20వేల - మిగతా3లో




## లోయలో పడిన ఆర్మీ వాహనం

- నలుగురు జవాన్లు మృతి
- మరో ముగ్గురు తీవ్రంగా గాయలు
- ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది.
- ప్రమాద ఘటనపై అధికారులు విచారణ

# విశాఖకు త్వరలోనే మెట్రో రైలు

- విశాఖలో నేవీ డే వేడుకలు
- చీఫ్ గెస్టుగా హాజరైన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏపీకి ఆర్థిక రాజధాని అని వ్యాఖ్యలు
- నేవీ విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయని కితాబు
- విశాఖపట్నం నగరం ప్రశాంతతకు మరోపేరు



**విశాఖపట్నం**

విశాఖపట్నంలో నేడు నిర్వహించిన నేవీ డే వేడుకలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, విశాఖ నగరం ఏపీకి ఆర్థిక రాజధాని అని పేర్కొన్నారు. విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోందని వెల్లడించారు. విశాఖపట్నం నగరం ప్రశాంతతకు మరోపేరు అని అభివర్ణించారు. విశాఖ నగరాన్ని టెక్నాలజీ హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఇక, విశాఖ సాగరతీరంలో భారత నావికాదళం నిర్వహించిన విన్యాసాలు కళ్లు చెదిరేలా ఉన్నాయని పేర్కొన్నారు. నేవీ సిబ్బంది క్రమశిక్షణ చూస్తుంటే ముచ్చటేస్తోందని, గతంలో అనేక పర్యాయాలు - మిగతా3లో



## మేనిఫెస్టోపై ఇంతటి నిర్లక్ష్యమా?

- చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపాటు
- హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు బరితెగింపునకు పాల్పడుతున్నారు
- లక్షలాధి మంది రైతులను, తల్లులకు, పిల్లలకు ద్రోహం తలపెడతారా?
- ప్రజలకు మీరుచేసిన వాగ్దానం, మీరు చెప్పిన మాటలు ఆడియో, వీడియోల రూపంలో సాక్ష్యాధారాలుగా ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉన్నాయి
- మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయింది



## ఢిల్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి

- ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించండి
- రెండు పార్టీలూ కావాలనే కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయి
- 'నా నివాసం వద్ద ఆందోళన చేసిన మహిళలు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాదు
- పంజాబ్ ప్రజల మద్దతు మాకే ఉంది.
- ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

## గంజాయి రవాణాపై ఉక్కుపాదం



- రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలి
- విద్యార్థులు క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలి
- మా నాన్న మాకు ఇచ్చిన ఆస్తి చదువు
- ఆ చదువే రాజకీయాల్లో నాకు పెట్టుబడి అయింది"

**అనకాపల్లి జిల్లా ( సబ్బవరం):**

గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా హోం మంత్రి వంగలపూడి అనిత ఇవాళ(శనివారం) తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి హోం మంత్రి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, రౌడీ షీటర్ల వివరాలపై ఆరా తీశారు. - మిగతా3లో

# తమది ప్రజా ప్రభుత్వం




- ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యా బోధన
- విజయవాడలో లాంఛనంగా ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి లోకేష్
- కర్నూలు జిల్లాలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- జగన్ గాలిలో కాకుండా రోడ్లపైకి వచ్చి మేం చేసిన మంచిని చూడాలి: నారా లోకేశ్
- ఇచ్చిన హామీలే కాకుండా, హామీ ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నామని వెల్లడి
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎవరూ అడగకుండానే అమలు చేస్తున్నామని వివరణ

**అమరావతి**

విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాలలో ఇవాళ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన అనంతరం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను పద్ధతి ప్రకారం నెరవేరస్తున్నామని స్పష్టం చేశారు. హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఎవరూ అడగకుండానే ఇంటర్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గౌరవ పులివెందుల ఎమ్మెల్యే గారు గాలిలో కాకుండా రోడ్డుపైకి వచ్చి తాము చేస్తున్న మంచి పనులను చూడవచ్చని లోకేశ్ పేర్కొన్నారు. ఏపీలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో - మిగతా3లో



## మణిపూర్‌లో తాజా అల్లర్లు

- బాధ్యత నుంచి మోదీ తప్పించుకోలేరన్న ఖర్గే
- బీజేపీ మ్యాచ్‌స్టిక్‌తో మణిపూర్ రగులుతోంది
- నరేంద్ర మోదీ రాజధర్మాన్ని పాటించనందున రాజ్యాంగపరమైన తప్పిదం నుంచి ఆయన తప్పించుకోలేరు
- రాష్ట్రంలో ఒక్కో గ్రామం తుడిచిపెట్టుకుపోతోంది

## వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీ

కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత యాంత్రికరణను ప్రోత్సాహిస్తామని వెల్లడి

గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసింది

వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



# మేనిఫెస్టోపై ఇంతటి నిర్లక్ష్యమా?

**అమరావతి :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు బరితెగింపునకు పాల్పడుతున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. మేనిఫెస్టోను చంద్రబాబు నిర్లక్ష్యం చేస్తున్నారని సుదీర్ఘంగా ట్విటర్‌లో ఓ లేఖను విడుదల చేశారు. లక్షలాధి మంది రైతులను, తల్లులకు, పిల్లలకు ద్రోహం తలపెడతారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారంలోకి వస్తే తల్లికి వందనం అని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామన్నారు. వరుసగా కేబినెట్ సమావేశాలు జరుగుతున్నాయి . కాని, తల్లికి వందనం పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో నిర్దిష్టంగా చెప్పలేదు. తీరా ఈ ఏడాదికి ఇవ్వమని కేబినెట్లో తేల్చిచెప్పే శారు. ఇంతకన్నా మోసం,పచ్చి దగా ఏమైనా ఉంటుందా? నని నిలదీశారు. ప్రజలకు మీరుచేసిన వాగ్దానం, మీరు చెప్పిన మాటలు ఆడియో, వీడియోల రూపంలో సాక్ష్యాధారాలుగా ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉన్నాయని అన్నారు.



**చెత్తబుట్టలో మేనిఫెస్టో**

వైసీపీ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు, దాదాపు 84 లక్షల మంది పిల్లలకు, రూ.26,067 కోట్లను అందించి, విజయవంతంగా అమలుచేసిన అమ్మ ఒడిని ఆపేశారని పేర్కొన్నారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. రైతు భరోసా తీరు కూడా అలానే ఉందని ఆరోపించారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా ఇవ్వకుండా గడిపేశారని విమర్శించారు. ఇప్పటివరకూ రైతులకు పెట్టుబడి సహాయం కింద ఒక్కపైసా ఇవ్వలేదని అన్నారు. కేంద్రం ఇచ్చేది కాకుండా ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయిందీ, రబీకూడా అయిపోయింది. ఒక్కపైసా ఇవ్వలేదు. ఇన్ని కేబినెట్ మీటింగ్‌లు పెట్టుకున్నా, ఎప్పుడు ఇస్తామో చెప్పడంలేదు. ఇది రైతులను నిలువెల్లా మోసం చేయడం కాదా? అంటు ప్రశ్నించారు.

**రైతులకు పెట్టుబడి సహాయం లేదు**

రైతులకు పెట్టుబడి సహాయం లేదు, కనీస మద్దతు ధరా అందడంలేదు, ఉన్న ఉచిత పంటలబీమాను రద్దుచేశారు. ఆర్బీకేలను నిర్వీర్యంచేశారని ఆరోపించారు. తల్లికి వందనం , రైతులకు పెట్టుబడి సాయం, ప్రతి మహిళకూ రూ.18వేలు , నిరుద్యోగభృతి ఎందుకివ్వడం లేదని జగన్ చంద్రబాబును ప్రశ్నించారు. ప్రతి అడుగులోనూ స్కాంలేనని, ఇసుకను వదలడంలేదు, మద్యాన్ని వదలడంలేదని విమర్శించారు. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడి, ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# తమది ప్రజా ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

విద్యా బోధన నిర్వహిస్తామని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం క్లాస్ రూమ్‌ల్లో కూర్చొని విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది రూ. 27.39 కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లతో మధ్యాహ్న భోజనం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివద్ధి పరుస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.



“జగన్ ప్రజల్లోకి వచ్చి సమస్యలు తెలుసుకోవడంలో తప్పులేదు. ఇప్పుడు రోడ్లు కూడా మంచివి వేశాం, ఆయన నిర్భయంగా రోడ్లపైకి రావచ్చు. ఇంకా మేం చేయాల్సి చాలా ఉంది, అన్నీ చేస్తాం. జగన్ వచ్చి మేం అమలుచేస్తున్న మంచి కార్యక్రమాలు చూడాలని కోరుతున్నాం. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి మాది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కాదు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నాం. గత ప్రభుత్వ తప్పుల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుంది. రూ.4 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నాం. గత ప్రభుత్వం మూసివేసిన అన్నక్యాంటీన్లు తెరిచాం. ఉచిత గ్యాస్ పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నాం” అని వివరించారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొంది తద్వారా తమ కుటుంబాలను బాగా చూచుకోవాన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యానభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కర్నూలు బి. క్యాంప్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

**ఆ ముగ్గురే నాకు స్ఫూర్తి**

**విద్యార్థుల ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానాలు**


విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ ఆసక్తికరమైన సమాధానాలిచ్చారు.

ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి జక్రిరెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లకుండా విద్యార్థుల బ్రెయిన్ డ్రెయిన్ కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు.

మంత్రి లోకేశ్ ఈ ప్రశ్నకు సమాధానమిచ్చారు. “62 సంవత్సరాలు కలసికట్టుగా హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నాం. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ తెచ్చేందుకు చంద్రబాబు ఎంతో కృషిచేశారు. 2014లో కట్టుబట్టలతో బయటకు వచ్చాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణతో ముందుకు వెళ్లాం. ఒక్క కియా వల్ల అనంతపురం జిల్లా తలసరి ఆదాయంలో 3వ స్థానానికి చేరింది. చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చాం, ప్రకాశంలో బయో ఫ్యూయల్ రంగంలో పెట్టుబడులకు రిలయన్స్ ముందుకు వచ్చింది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. ఉభయ గోదావరి ఆక్వా, డిఫెన్స్, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా, ఐటీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం” అని చెప్పారు.

# ఎర్త్...ఎవరికి... బెర్త్... ఎవరికి

**విజయవాడ :** రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలల పాలనను పూర్తి చేసుకుంది. ఇంకా ఏడాది కూడా కాలేదు. అయితే అప్పుడే రాష్ట్రంలోని మంత్రులను మార్చుతారా? కొంతమందికి ఉద్వాసనం పలికి, కొత్తవారికి అవకాశం ఇస్తారని చర్చ రాష్ట్రంలో ఊపందుకుంది.ఇదే విషయంపై ఇటు కూటమి పార్టీల్లోనూ, అటు ప్రజల్లోనూ విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో కూటమి ప్రభుత్వంలోని ప్రధానంగా టీడీపీ మంత్రుల్లో కొంతమందికి గుండెల్లో భయం మొదలైంది. తమ పోస్టు ఉంటుందో, ఊడుతోందని అభద్రతా భావంలో ఉన్నారు. అయితే రాష్ట్రంలో మంత్రులను మార్చుతారనే చర్చ మంత్రి పదువుల ఆశావహులకు మాత్రం సంతోషాన్ని కలిగిస్తోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది నెలలు కాకుండానే ఈ చర్చ తెరపైకి వచ్చింది. అయితే దీనికి కొన్ని కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తదితరులు పనితీరు బాగానే ఉన్నప్పటికీ? కొంత మంది మంత్రులు పనితీరు సరిగ్గా లేదని చర్చ జరుగుతోంది.కొంత మంది మంత్రులను వివాదాలు కూడా వెంటాడుతున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన గజపతినగరం ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కోనసీమ జిల్లాకు చెందిన రామచంద్రాపురం ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణా జిల్లాకు చెందిన నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వంటి వారిని ఇటీవలే వివాదాల చుట్టుముట్టాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వంటి వారు కూడా గతంలో వివాదాలకు కేంద్రం అయ్యారు. దీంతో రాష్ట్రంలో మంత్రుల మార్పు జరుగుతోందని చర్చ జరుగుతోంది.రాష్ట్ర మంత్రివర్గం 26 మందితో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా 25 మందితో మంత్రి వర్గం ఉంది. ఒక స్థానం ఖాళీగా ఉంది. అది జనసేన స్థానం. దాన్ని జనసేన నేత నాగబాబుతో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతోందని చర్చ జరుగుతోంది.ఈ మంత్రి వర్గ విస్తరణలోనే కొంత మందికి మంత్రి పదవి ఉద్వాసన పలికే అవకాశముందని?. కొత్త వారికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఏ సామాజిక వర్గం నుంచి మంత్రిని తొలగిస్తే, ఆ సామాజిక వర్గం నుంచే మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మంత్రులను మార్చాల్సి వస్తే ఇప్పుడున్నవారిని తొలగించి? టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రులు కళా వెంకట్రావు, పితాని సత్యనారాయణ వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కొంతమంది మంత్రుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇటు కార్యకర్తలు, అటు ప్రజలు మంత్రుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే సందర్భంలో కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినంతగా లేదని స్పష్టం అయింది. అందువల్లనే పట్టుమని పది నెలలు కూడా గడవక ముందే కొంత మంది మంత్రుల పట్ల వ్యతిరేకత మొదలైంది. ఇది ప్రభుత్వానికి, టీడీపీ పార్టీకి నష్టంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వాటిని సరిచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు.ఇప్పటికే మంత్రుల పనితీరుపై కూడా ఆయన దృష్టి పెట్టినట్లు సమాచారం. ఎందుకంటే మంత్రి సుభాష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లాస్ పీకినట్లు ఆడియో రికార్డు సోషల్ మీడియాలో కూడా కొద్దిరోజుల కిందట వైరల్ అయింది. ఇలా మంత్రివర్గ సమావేశాల్లోనూ, ఇతర సమయాల్లో పనితీరు బాగోలేని మంత్రులకు, వివాదాలకు కేంద్ర బిందువు అయిన మంత్రులకు క్లాస్ తీసుకుంటున్నారని తెలుస్తోంది.మంత్రితీరు పని ఎలా ఉంది? పని చేయని మంత్రులెవరని సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగానే ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని టీడీపీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.



## విశాఖకు త్వరలోనే మెట్రో రైలు

-మొదటిపేజీ తరువాయి

తాను విశాఖ వచ్చానని, కానీ ఈసారి చాలా సంతోషంగా అనిపిస్తోందని తెలిపారు. గతంలో హుద్ హుద్ తుపాను విలయం సృష్టించిన సమయంలో, ఆపన్నులను ఆదుకునేందుకు నేవీ సహకారం మరువలేనిదన్నారు.

**సముద్రతీరంలో యుద్ధ ట్యాంకులు..**

ఒక్కసారిగా సముద్రతీరంలో యుద్ధ ట్యాంకులు ప్రత్యక్షమయ్యాయి.. అటు గాల్లో చూస్తే రివ్వున దూసుకెళ్తున్న ఫైటర్ జెట్స్. నీటి అడుగు నుంచి దూసుకొస్తున్న జలాంతర్గాములు. ఇదంతా జరిగింది మరెక్కడో కాదు.. మన విశాఖపట్నంలోనే. నేవీ డే ఉత్సవాల్లో భాగంగా ఇదంతా చోటుచేసుకుంది. నేవీ డే సందర్భంగా విన్యాసాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా సెలబ్రేషన్స్‌కు అటెండ్ అయ్యారు.

**పాక్‌పై గెలుపునకు గుర్తుగా..**

పాకిస్థాన్‌పై విజయానికి గుర్తుగా నేవీ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఆనవాయితీ ప్రకారం జనవరి 4వ తేదీన ఈ వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఈవెంట్‌కు అటెండ్ అయిన ముఖ్యమంత్రి.. నేవీ సెయిలర్ల విన్యాసాలను ఎంజాయ్ చేస్తూ కనిపించారు. ఉగ్రవాదులను తుదముట్టించడం, ప్రత్యర్థి దాడులను తిప్పికొట్టడం, భూమి.. నీరుతో పాటు గాల్లో అటాక్స్‌ను తట్టుకునే తీరు.. ఇలా ఈ వేడుకల్లో నేవీ సెయిలర్లు, పైలట్లు అనేక విన్యాసాలు చేశారు. వీటిని శ్రద్ధగా, ఆసక్తిగా తిలకిస్తూ కనిపించారు చంద్రబాబు.

## ప్రధాని మోదీ అప్పుడే వైజాగ్‌లో అడుగుపెట్టాలి.

-మొదటిపేజీ తరువాయి

కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌కు ఇబ్బంది రాకుండా ప్రత్యేకంగా సొంత గనులను కేటాయించాలన్నారు. ప్లాంట్‌కున్న 7 మిలియన్ టన్నుల సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో స్టీల్ ఉత్పత్తి చేయాలన్నారు. 1400 రోజులుగా ఆందోళనలు చేస్తున్న కార్మికుల డిమాండ్లపై యాజమాన్యంతో స్పష్టత ఇప్పించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు అడుగుతున్నట్లు మూడేళ్ల పాటు స్టీల్ ప్లాంట్‌కి ట్యాక్స్ హాలీడే ఇవ్వాలని కోరారు. స్టీల్ ప్లాంట్ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించాకే మోదీ విశాఖలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు.

## గంజాయి రవాణాపై ఉక్కుపాదం



-మొదటిపేజీ తరువాయి

రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని పోలీసులకు హోం మంత్రి అనిత సూచించారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలి..**

అంతకుముందు సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గండి బాజ్జి పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో కలిసి హోం మంత్రి అనిత భోజనం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారన్నారు. “మా నాన్న క్రమశిక్షణతో ముందుకు నడిపించారు. మా నాన్న మాకు ఇచ్చిన ఆస్తి చదువు. ఆ చదువే రాజకీయాల్లో నాకు పెట్టుబడి అయింది” అని హోంమంత్రి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అంటే ఎంతో కొంత చిన్న చూపు ఉంటుందని అన్నారు. పుస్తకాలు విలువ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలుసు అని చెప్పారు. చిన్న, చిన్న పిల్లలు కూడా గంజాయి మత్తులో విచక్షణరహితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా, గంజాయి సాగు లేకుండా ఈగల్ యాక్షన్ టీం రంగంలోకి దిగిందని అన్నారు. టెక్నాలజీ కూడా ఉపయోగించి గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. సబ్బవరం జూనియర్ కాలేజ్‌లో చిన్న, చిన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హోం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు.

## వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీ



**గుంటూరు :** వ్యవసాయంలో యాంత్రికరణ అవసరమని వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. గుంటూరు విజ్ఞాన్ యూనివర్శిటీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వ్యవసాయంపై కనీస దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. యాంత్రికరణను ప్రోత్సాహిస్తామని వెల్లడించారు. డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయ రంగంలో ప్రవేశపెడతామని తెలిపారు. వ్యవసాయంలో భూసార పరీక్షలు అవసరమన్నారు. భూసార పరీక్షలకు కూడా ఆధునిక టెక్నాలజీ వచ్చిందని.. సేంద్రీయ వ్యవసాయ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయం ప్రకృతి విపత్తులను తట్టుకుంటుందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని. వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో రైతులకు అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**ఖర్చులు తగ్గించుకోండి: ఎంపీ శ్రీకృష్ణ**

విజ్ఞాన్ యూనివర్సిటీ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు అన్నారు. రైతులకు ఉపయోగపడేలా విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయలో యాంత్రికరణ అవసరమన్నారు. సాంకేతికతను జోడించి వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కవ లాభాలు వచ్చేలా వ్యవసాయం చేయాలని అన్నారు. నూతన విధానాలతో వ్యవసాయ సాగు చేయాలని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయల సూచనలు చేశారు.

**రైతులకు పురస్కారాలు..**

కాగా.. గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివర్శిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు పురస్కారాలు ప్రధానం చేశారు. రైతు నేస్తం ఫౌండేషన్ – విజ్ఞాన్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. మొత్తం 250 మంది రైతులకు పురస్కారాలు వరించాయి. మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రైతులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడితో పాటు ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య , రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఆసుపత్రి అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 4)

కనిగిరి కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం అందజేశారు. శనివారం కనిగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు హనుమంతునిపాడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, కూటమి శ్రేణి నాయకులు ఈ చెక్కును అందజేశారు. హనుమంతునిపాడు మండలం నుంచి రూ.2 లక్షల చెక్కును ఆసుపత్రి అభివృద్ధికి ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్య, వైద్యం కు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో కార్పొరేట్ ఆసుపత్రికి మించి ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే మోడల్ ఆసుపత్రిగా కనిగిరి వైద్యశాలను తీర్చిదిద్దడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్రలు హనుమంతునిపాడు టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## హరిహర క్షేత్రంలో
# వైభవంగా గోవింద కలశాభిషేకాల వేడుక

స్వామి వారి గంగాజల అభిషేక సేవలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి దంపతులు

కలశాలతో వేలాదిగా తరలి వచ్చిన భక్తజన సందోహం

తరించిన హరిహర క్షేత్రం

గోవింద నామ స్మరణతో వైకుంఠం తలపించిన శ్రీ హరిహర క్షేత్రం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

శ్రీ హరిహర క్షేత్రంలో ఏటా ఆనవాయితీగా చీమకుర్తి గోవింద భక్త జన బృందం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే గోవింద కళాశాభిషేకాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చీమకుర్తి ఇసుకవాగు కృష్ణ మందిరము నుంచి మహిళలు 516 కళశాలతో పవిత్రమైన గంగా జలంతో శ్రీ హరిహర క్షేత్రంలో వరకు ఊరేగింపుగా తరలి వచ్చారు.గోవింద భక్త జన బృందం అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీమకుర్తి కి చెందిన మహిళా భక్తులు, చిన్నారులు, గోవింద మాలా దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు వారి కుటుంబ సభ్యులు క్షేత్రములో వేంచేసి స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు వెంకట హరి కుమారా చార్యులు, టీటీడీ వేద పండితులు ఆధ్వర్యంలో ప్రాతఃకాలంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు, విశ్వక్సేనా ఆరాధన, మహా మండపా రాధన, సభాప్రార్ధన, కలశ స్థాపన, పుణ్యాహవ చనం, మహా సుదర్శన యాగం, ధన్వంతరి హెూమం, లక్ష్మీ నరసింహ యాగం, ఉప కళశా రాధన, ప్రధాన కళశారాధన ఘనంగా నిర్వహించారు, ఉభయదాతలు ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి దిగ్విజయంగా నిర్వహించారు. తదుపరి మహిళలు తెచ్చిన కలశాలతో స్వామి వారీ అభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు కలశాలతో విచ్చేసి స్వామి వారికి అభిషేకం నిర్వహించడాని బారులు తీరారు. కలశాలతో వచ్చిన మహిళల గోవింద నామ స్మరణతో శ్రీ హరిహర క్షేత్రం (తరువాయి 4లో...)

## విద్యార్థుల ఆరోగ్యంపై
# రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా






(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 4)

విద్యార్థులకు నాణ్యమైన బోధనతోపాటు వారి ఆరోగ్యంపైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పెట్టిన "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని శనివారం కనిగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకుని ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, ఇతరులకు ఉపాధి కల్పించేవారిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని కలెక్టర్ చెప్పారు. డ్రగ్స్, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఆమె సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన సంస్కరణలు చేపట్టిందన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఈ కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను తాను కల్పిస్తానని ప్రకటించారు. విద్యార్థులతోపాటు ప్రతి ఒక్కరూ డ్రగ్స్కు దూరంగా ఉండాలని, ఇతరులు ఎవరైనా డ్రగ్స్, మాదకద్రవ్యాలు (తరువాయి 4లో...)

# జీవనది కాలుష్యంపై కాలుష్య నియంత్రణ అధికారుల తనిఖీ

మున్నంగి సీ ఫుడ్స్ ప్రాంతాన్ని పరిశీలన

షణ్ముఖ వెలుగు కథనంతో మరో మారు పరిశీలనకు వచ్చిన అధికారులు



షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 4)

తీర ప్రాంత పారిశ్రామిక అభివృద్ధి, ప్రజలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుపరుస్తున్నట్లు ప్రభుత్వాన్ని నమ్మిస్తూ కాలుష్యాన్ని విరజిమ్ముతూ జీవనది పాలేటిని విషపూరితం చేస్తున్న ఆరోపణల పై జిల్లా కాలుష్య నియంత్రణశాఖ అధికారులు శనివారం స్వయంగా పరిశీలించారు. తీర ప్రాంత గ్రామాలకు ఈ పరిశ్రమ ఎంత ఉపయోగ పడుతుందో అంతే వాతావరణ, జల, భూ కాలుష్యం తీరని నష్టాలను కలుగ జేస్తుంది. కొంత కాలంగా ప్రచార సాధనాలు, ప్రజాసంఘాలు, సామాజిక సేవా కార్యకర్తలు పలు సార్లు జిల్లా యంత్రాంగం దృష్టి కూడా తీసుకు వెళ్ళారు. కానీ ఫలితం లేక పోగ ఫాక్టరీ యాజమాన్యం తమ కున్న ఆర్థిక రాజకీయ బలంతో యదేచ్చగా కాలుష్యం నియంత్రణకి భిన్నంగా ఇష్టారీతిన ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. యాజమాన్యం తమ అక్రమాలు బయటికి రాకుండా చేస్తున్న చర్యలు సమాజానికి తీరని నష్టం. జిల్లా కలెక్టర్ స్వయంగా ఆదేశించినా సంబంధిత అధికారులు "వచ్చారు...చూశారు...వెళ్ళారు" అనే కథనంతో షణ్ముఖ వెలుగు దినపత్రికలో ప్రచురితమైంది. ఈ కథనంపై జిల్లా కాలుష్య నియంత్రణశాఖ అధికారులు తమ బృందంతో శనివారం మరో మారు మున్నంగి సీ ఫుడ్స్ ప్రాంతాన్ని, ఫాక్టరీ ద్వారా (తరువాయి 4లో...)


వెలుగు
వచ్చారు..చూసారు..వెళ్లారు

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 4)

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. శనివారం కనిగిరి మండలం పునుగోడు పంచాయతీలో జరిగిన కంచిపురం గ్రామ రెవెన్యూ సదస్సులో స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ డిసెంబరు 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 14 వేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. జనవరి 8వ తేదీ నుంచి 45 రోజుల లోపు సదరు సమస్యలను పూర్తి స్థాయిలో కచ్చితంగా పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో జాయింట్ ఎల్.పి.ఎం. మరియు విస్తీర్ణంలో లోపాలు ఉన్నట్లు అర్జీలు వచ్చాయని చెప్పారు. నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి వీటిని పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, మ్యుటేషన్లు, ఇతర విధులలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ సమస్యలకు సత్వర పరిష్కారం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న "మీకోసం" కార్యక్రమంలో ఎక్కువ అర్జీలు రెవెన్యూకు సంబంధించినవి అయినందున ప్రత్యేకంగా ఈ సదస్సులను ప్రారంభించిందన్నారు.




4

# వైభవంగా గోవింద కలశాభిషేకాల వేడుక









తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధి తలపించింది. అభిషేకాలు అనంతరం స్వామి వారికి ఏడాదికి ఒక్క సారి నిర్వహించే చందన అలంకరణ నిర్వహించారు చందన అలంకరణతో శ్రీవారి దివ్య దర్శనం తిలకించిన భక్తులు గోవిందా గోవిందా నామాలు జపిస్తూ భక్తి పారవశ్యంతో పరవశించారు. అనంతరం మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శ్రీవారికి విశేష పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించి స్వామి వారి ఆశీసులు అందుకున్నారు. ఆలయ అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు వెంకట హరి కుమరాచార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ వేడుకలలో మాజీ ఏ.ఎమ్.సి. చైర్మన్ మారం వెంకారెడ్డి, చలువాది బదరి నారాయణ, నూనె సుబ్రహ్మణ్యం, సోమా శ్రీనివాసరావు, గురు గోవింద, పిల్లి రామ కృష్ణ, చింతగింజల శ్రీనివాసరావు, గుంజి సుబ్బారావు, కోట రామారావు, కె మాధవ, చల్లా వెంకట్రావు, కుడాల గోపి, రంగు ప్రసాద్, తన్నీరు ఆంజనేయులు, గోవింద భక్త బృందం, గోవింద స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వైభవంగా నగరోత్సవం :** గోవింద భక్త బృందం అధ్వర్యంలో సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగరోత్సవం కమనీయంగా సాగింది. గోవింద నామాలతో స్వాములు శ్రీవారిని చీమకుర్తి నగర వీధుల్లో నగరొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, గోవింద స్వామి భక్తిపాటలతో చీమకుర్తి నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు జ్యోతుల ప్రదర్శన ఆకట్టుకుంది.

# విద్యార్థుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి








వినియోగిస్తున్నట్లయితే గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన వారికి లక్ష రూపాయల రివార్డు ఇస్తామని ఆయన ప్రకటించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, శాసనసభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. కేశవర్ధన్ రెడ్డి, డి.ఎల్.డి.ఓ. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫూర్ , ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దీనికి ముందుగా పునుగోడులోని ఎస్.టి. కాలనీ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు.

**ఆసుపత్రి సందర్శన :** కలెక్టర్, ఎమ్మెల్యే కనిగిరిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహా రెడ్డి సహకారంతో జిల్లాలోనే మొట్టిమొదటిసారిగా కంగారూ మదర్ కేర్ (కె.ఎం.సి.) విధానాన్ని ఈ ఆసుపత్రిలో అమలు చేస్తున్న నేపథ్యంలో దీతోపాటు ఇక్కడి ఇతర సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. నెలలు నిండకుండా పుట్టిన బిడ్డల విషయంలో తల్లి ప్రత్యేకంగా తీసుకోవాల్సిన శ్రద్ధను తెలియజేసేలా అమలు చేస్తున్న కె.ఎం.సి. విధానాన్ని జిల్లాలోని అన్ని ఆసుపత్రులలోనూ అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. శాసనసభ్యుని పిలుపు మేరకు ఆసుపత్రి అభివృద్ధి కోసం హెచ్.ఎం.పాడు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, స్థానికులు చీకటి వెంకట సుబ్బయ్య ప్రజల నుంచి విరాళంగా సేకరించిన రెండు లక్షల రూపాయల చెక్కును ఈ సందర్భంగా కలెక్టర్కు అందించారు. ఆసుపత్రి అభివృద్ధిలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యుని ఆధ్వర్యంలో ఒక మీడియా సంస్థ సహకారంతో అమరావతి గ్రౌండ్‌లో జరుగుతున్న ముగ్గుల పోటీలలో విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు.

## జీవనది కాలుష్యంపై కాలుష్య నియంత్రణ అధికారుల తనిఖీ



విడుదల అవుతూ పాలేరునదికి పారుచున్న కలుషిత నీటిని స్వయంగా పరిశీలించారు. పాలేరు నది విషతుల్యం కావడం, వ్యవసాయ భూములు దెబ్బతినడంతో పాటు భూసారం దెబ్బతింటుంది. కాలుష్య నియంత్రణ అధికారులు వాస్తవ పరిస్థితిని జిల్లా కలెక్టర్‌కి నివేదిక అందజేస్తారని తెలుస్తుంది. క్షేత్ర స్థాయి పరిశీలనలో జరుగుమల్లి తహసిల్దార్ జనార్ధన్ కాలుష్య నియంత్రణ కార్యాలయ అధికారులు, భాస్కర్ వర్మ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బంది పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్ రెడ్డి, డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఏడుగురికి శ్రీమంతం...**

రెవెన్యూ సదస్సు అనంతరం సి.డి.పి.ఓ. సరోజిని ఆధ్వర్యంలో ఏడుగురు గర్భిణులకు కలెక్టర్ సీమంతం చేశారు. గర్భిణిగా, బాలింతగా ఉన్నప్పుడు సమతుల ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. గర్భధారణ నుంచే ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించడం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం కావడానికి జిల్లా యంత్రాంగం చేపట్టిన ప్రత్యేక చర్యలకు అందరూ సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# ఆసుపత్రి అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం









## హైందవ శంఖారావం విజయవాడ సభను జయప్రదం చేయండి
### పందిటి హరీష్

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)**

విజయవాడలోని కేసరపల్లిలో నేడు హైందవ శంఖారావం కార్యక్రమాన్ని అందరూ పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసి హిందువుల ఐక్యత చాటుదాం అని ఆర్యవైశ్య ప్రముఖులు పందిటి హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సభలో అనేకమంది ప్రముఖులు దిశ నిర్దేశం చేయనున్న నాయకులు భవిష్యత్ కార్యాచరణకు నాంది హిందువులం కులాలకు విడిపోతే పడిపోతాం భవిష్యత్తులో మనుగడ ఉండదు . హిందువులందరూ ఒకటిగా ఉంటూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ హైందవ సాంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం మన బాధ్యత గుర్తించాలని ఈ సభ ఉద్దేశం అని ఆయన అన్నారు.



## జీఎన్ఎం ఎగ్జామ్స్‌కు 1108 మంది నర్సింగ్ విద్యార్థులు హాజరు








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)**

ఒంగోలులోని రిమ్స్ మెడికల్ కాలేజీలో నర్సింగ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు జిఎన్ఎమ్ ఎగ్జామ్స్ 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరుతున్నాయి. సూపరింటెండెంట్ డాక్టర్ జమున పర్యవేక్షణలో జరుగుతున్నాయి. పరీక్షలకు మొత్తం 1297 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా, 189 మంది ఆబ్సెంట్ అయ్యారు. 1108 మంది నర్సింగ్ విద్యార్థులు హాజరయ్యారు. వచ్చిన నర్సింగ్ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీజీహెచ్ సిబ్బంది, వసతులు ఏర్పాటు చేశారు. అయితే ఒక్కొక్క నర్సింగ్ స్టూడెంట్ నుంచి రూ.3,000లు రుసుము వసూలు చేసినట్టు బయట ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిబ్బందిని అడగగా అలా అమౌంట్ ఏమి వసూలు చేయలేదని తెలిపారు. ఎగ్జామ్స్ చాలా స్ట్రిక్ట్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు. గవర్నమెంట్ హాస్పిటల్ ఇంత మందికి సరిపడా ఎగ్జామ్ హాల్ లేకపోవడంతో మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి 50 మందికి ఒక ఇన్విజిలేటర్‌ను వేసినట్టు తెలిపారు. ఇంతమందిని ఒకే హాల్లో కూర్చోబెట్టి రాపించడం వల్ల మాస్ కాపీ జరగవచ్చని విద్యార్థులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## పామూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ యం భీమా నాయక్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు, పామూరు సీఐ యం భీమా నాయక్, పామూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్‌లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో పెండ్డింగ్ కేసులు అన్ని పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పెండ్డింగ్ కేసులను త్వరగా విచారణ జరిపి కోర్ట్‌కి పంపాలి అన్నారు. లోక్ అదాలత్‌లో కాంపౌండబుల్ కేసులు, క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, న్యూసెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, శ్యాండ్ కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టాలని ఎస్ఐలకు సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా గంజాయి ,పేకాట ,గుటక పై ప్రత్యేక నిఘ పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు .దొంగ తనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చేయాలన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి ఆదేశించారు.

## దాతల సహకారం అభినందనీయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)**

దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం కనిగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆమె సందర్శించినప్పుడు మానవతా స్వచ్ఛంద సంస్థకు దాతలు ఇచ్చిన రెండు మార్చురీ ఫ్రీజర్ బాక్సులను వీరు రిబ్బన్ కట్చేసి ప్రారంభించారు. నియోజకవర్గంలోని అవసరాలకు తగినట్లుగా తమను సంప్రదించిన వారికి వీటిని ఇస్తామని స్వచ్ఛంద సంస్థ జిల్లా ఛైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. గతంలో మూడు బాక్సులను ఇచ్చామని, ఇప్పుడు మరో రెండు ఇస్తున్నామని దాతలు నీలిశెట్టి గురవయ్య, మామిడి రమేష్ తెలిపారు. ఒక్కో బాక్సు విలువ రూ.70 వేలు అని వారు చెప్పారు. కాగా, దాతలను, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే అభినందించారు. అదే విధంగా లూయీస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి వీరు పుష్పాంజలి ఘటించారు. ఇద్దరు అంధులకు వాకింగ్ స్టిక్స్ అందించారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలులో జాప్యం అన్యాయం

## ఐద్వా రాష్ట్ర నేత డి శ్రీనివాస కుమారి విమర్శ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

గత ఎన్నికలకు ముందుగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకంగా మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయడంలో విపరీతమైన జాప్యానికి పాల్పడుతున్నదని విమర్శించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లాస్థాయి విస్తృత సమావేశం ఊసా రాజ్య లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస కుమారి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి ఓట్లు పొందిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల అనంతరం గడచిన ఏడు నెలల కాలంలో దీపం పథకం తప్ప మిగిలినవి అమలు చేయలేదని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో ప్రస్తావనలేదని అన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక ఇంట్లో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉన్నా ఒక్కొక్కరికి ఏడాదికి 15,000 చొప్పున ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ సంవత్సరానికి దాన్ని వాయిదా వేయటం అన్యాయమని అన్నారు. మహాశక్తి పేరుతో 18 నుండి 56 సంవత్సరాల లోపు వారు ఇంట్లో ఎంతమంది మహిళలు ఉన్నా వారందరికీ ఏడాదికి 1,500 చొప్పున ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని, దీన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు అనే మాట కూడా ప్రభుత్వం చెప్పట్లేదని అన్నారు. మరొకవైపు నూతన మద్యం పాలసీ పేరుతో విచ్చలవిడి మద్యం అమ్మకాలకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హింస గురించి ఆవేదన చెందుతూ నేటి ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి హింస లేని సమాజాన్ని సాధిస్తామని గొప్పలు చెప్పి హింస, అకృత్యాలు విపరీతంగా పెరిగేందుకు కారకాలుగా ఉన్న మద్యం, మత్తు పదార్థాలకు నేడు అడ్డుకట్ట వేయకపోవడం దుర్మార్గమని అన్నారు. చెప్పిన పథకాలు అమలు చేయకపోగా విద్యుత్ ఛార్జీల బాదుడు ప్రజల మీద మోపారని, నిత్యవసర వస్తువుల ధరలు నిత్యం పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇప్ప టికైనా ప్రజల ఆకాంక్షలకనుకూలంగా, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే విధంగా వ్యవహరించాలని, లేకపోతే మహిళల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వి. కొండారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న దురాచారాలను ఎదుర్కొని మహిళలు అన్నింటా ముందుకు పోతుంటే, కేంద్ర రాష్ట్ర పాలకులు మాత్రం సనాతన వాదాన్ని నెత్తికెత్తుకుని మహిళల చైతన్యాన్ని పాతాళానికి తొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సమాజంలో సమానత్వా న్ని, మహిళా హక్కులు, సాధికారతకు అవకాశం కల్పిస్తున్న భారత లౌకిక రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా చోప్పించాలని పాలకులు ఆలోచించటం అనాలోచితమని అన్నారు. మహిళల పురోగతిని అడ్డుకునే మూడవ భావాలు, అశాస్త్రీయ ఆలోచనలు, సనాతన వాదానికి వ్యతిరేకంగా మహిళల్లో చైతన్యం పెంచేందుకు ఐద్వా కృషి కొనసాగించాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గత కార్యక్రమాల సమీక్షను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టగా విస్తృత సమావేశానికి హాజరైన కార్యకర్తలు చర్చించి ఆమోదించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, మహిళలకు సామాజిక రాజకీయ అవగాహన పెంచేందుకు శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశానికి ముందుగా ఇటీవల కాలంలో ప్రజాతంత్ర ఉద్యమాల్లో పనిచేస్తూ మరణించిన వారికి జిల్లా నాయకురాలు కె లక్ష్మీ ప్రసన్న, సంతాపాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకులు ఎస్ కె నాగూర్ బి, జి ఆదిలక్ష్మి, కే రాజేశ్వరి, ఎస్కె బషీర, ఎస్కె ఖాదరున్నీసా, జి భానుమతి, పి రత్న, కె శాంత కుమారి, యస్కె షమీల, యస్ కె మదారమ్మ, బి రంగమ్మ, బి పెద్దగోవిందమ్మ, యస్ డి రమీజ, కె ధనలక్ష్మి, బి రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 4)

బల్లికురవ టిడిపి సీనియర్ నేత ఎస్ఎల్ గుడిపాడు మాజీ సర్పంచ్ రావులపల్లి గోవిందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి గొట్టిపాటి రవికుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎస్ ఎల్ గుడిపాడు గ్రామంలోనే బండ్ల కృష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేసారు.

## మండల పరిషత్ కార్యాలయంలో కిషోర్ వికాసం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 4)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కిషోర్ వికాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో నాగేశ్వరరావు మాట్లాడుతూ కిషోరీ బాలిక వికాస్ ప్రధాన ఉద్దేశం కిషోరీ (14-18 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు) వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, సామాజిక స్థాయిలో భాగస్వామ్యాన్ని పెంచడం. బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, లైఫ్ స్కిల్స్, హక్కులు వంటి వాటిపై అవగాహన పెంచాలని తెలిపారు. బాలికలకు ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, శారీరక అభివృద్ధి కోసం సూచనలు ఇవ్వడం, బాలికా విద్యను ప్రోత్సహించడం, స్కిల్ప్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, లైంగిక వేధింపులు, ఇతర అన్యాయాలకు తగిన నివారణ చర్యలు తీసుకోవడం గురించి అవగాహన కలిపించడంపై అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రాచగర్ల వెంకట్రావుకి శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

శివపురం గ్రామ పంచాయితీ అభివృద్ధికి విశేషంగా పాటుపడుతున్న మల్లవరప్పాడు-శివపురం గ్రామ సర్పంచ్ రాచగర్ల వెంకట్రావుకి పలు వురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఒంగోలు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పాటి బండ్ల రాజశేఖర్, గ్రామ ప్రజలు జయరావు, దేవానంద్, బ్రహ్మయ్య, కోటేశ్వరరావు, ఎలీషా, రాజారావు, జాన్ బాబు, నరేష్, మరీదాస్, ప్రతాప్, వెంకటేశ్వర్లు, సూర్య, ఏలియా, జెస్సి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎంపీడీఓ జగదీష్



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 4)

మాదిగ ఉద్యోగుల సమాఖ్య వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం మర్రిపూడి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు బీడీ కిషోర్ కుమార్, మర్రిపూడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోయిడి బసవయ్య, యువజన అధ్యక్షులు కిరణ్ కుమార్, మాదిగ ఉపాధ్యాయులు శిఖా రాజేంద్రప్రసాద్, వేమూరి ప్రతాప్, వంకాయలపాటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

## ఈ నెల 5, 6, 7, 8 తేదీలలో నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం స్థాపించి 50 సంవత్సరాల అయిన సందర్భంగా ఈ నెల 5 ,6, 7, 8 తేదీలలో కాకినాడ నగరంలో స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల సందర్భంగా వివిధ జిల్లాల నుండి పతాకజాతలు బయలుదేరి శనివారం సాయంత్రానికి కాకినాడ నగరం చేరుకుంటాయని జిల్లా ప్రధాన కార్యదర్శి డి .వీరాంజనేయులు అన్నారు. శనివారం ఉదయం 6:30 కు ఒంగోలు యూటీఎఫ్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు యుటిఎఫ్ జండా ఊపి ప్రకాశం జిల్లా జాతను ప్రారంభించారు. తిరుపతి, నెల్లూరు జాతాలతో కలిసి ప్రకాశం జిల్లా జాత విజయవాడ, ఏలూరు, రాజమండ్రి మీదుగా ఈరోజు సాయంత్రా నికి కాకినాడ నగరానికి చేరుకుంటుందని అన్నారు. కాకినాడ స్వర్ణోత్సవ మహాసభలను జిల్లాలోని అన్ని మండలాల నుండి యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భారీగా పాల్గొని స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై మాట్లాడుతూ ఈ మహాసభలలో ప్రభుత్వ విద్యారంగాన్ని సంబంధించి అనేక సమస్య మీద చర్చించి ప్రభుత్వానికి దిశా నిర్దేశ సంబంధించి ఒక విధాన పత్రాన్ని అందిస్తారని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, విద్యాశాఖ మినిస్టర్ నారా లోకేష్‌ను మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ఆహ్వానించామని ఇందులో ఉద్యోగులు ఉపాధ్యాయులకు సంబంధించి పిఆర్సి కమిటీ వేయాలని ఐ ఆర్ 29% ప్రకటించాలని అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలోని పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు, సురేండర్ బకాయిలు, మెడికల్ బిల్ బకాయిలు, పిఎఫ్ లోన్ బకాయిలు ఏపీ జి ఎల్ ఐ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి మాట్లాడుతూ వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని జీవో నెంబర్ 115 రద్దు చేయాలని అన్నారు. రాష్ట్ర సంఘం తక్షణ కర్తవ్యాలను ప్రతిపాదిస్తుందని అన్నారు.జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులైన మహిళ సమస్యల మీద ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావాలని, ఉపాధ్యాయులు ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలని అన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ సులోచన జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వర రావు, హరిబాబు, నరసింహారావు, నారాయణ, ఖాసీం వలి, ఎ.తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# లోటు బడ్జెట్ ఉన్నా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.90 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు వెల్లడించారు. ఒంగోలులోని పీవీ ఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దామచర్ల ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం దామచర్ల మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా డొక్కా సీతమ్మ మధ్యాప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ, ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం తినడం ద్వారా ఇక్కడే ఉండి సమయం వృధా కాకుండా చదువుకునేల ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందన్నారు. పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం పెడుతున్నందున మీరు ఇతర ఆలోచనలు పెట్టుకోకుండా చక్కగా చదువుకోవాలని దామచర్ల జనార్దన్ రావు కోరారు. ఏపి టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి, దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి కెరీర్ కు బాటలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ తారకన్నాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, డివిజన్ కార్పొరేటర్లు శైలజ, కిట్టు, తెలుగుదేశం పార్టీ నాయకులు టివి శ్రీరామమూర్తి, బండారు మదన్, రిటైర్డ్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన ఇంటర్ విద్యార్థిని నేషనల్ కర్లింగ్ పోటీల్లో పాల్గొననున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేకంగా అభినందించారు.



## శిద్దా సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్‌ను ఒంగోలులోని వారి నివాసంలో పలువురు పారిశ్రామికవేత్తలు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ గిరిబాబు, విశాలి ఎక్స్పోర్ట్స్ ప్రవీణ్, జనని ఎక్స్పోర్ట్స్ ఎన్ సత్యనారాయణ, ఆర్ఎల్‌పురం గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల సంఘం నాయకులు మలినేని వెంకటేశ్వర్లు, ప్రసాద్‌రెడ్డి, కామాక్షి గ్రానైట్స్ ప్రతినిధి శిద్దా శ్రీనివాసరావు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ భోజన పథకం ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 4)

స్థానిక జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ భోజన పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు పల్లపోతు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొట్టమొదటిసారిగా మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించడం ద్వారా పేద విద్యార్థులకు ఆకలి తీర్చడమే కాక, సమయం కూడా వృద్ధాకాకుండా ఉంటుందని అన్నారు. అనంతరం నీటి సంఘం అధ్యక్షుడు మండవ ప్రసాద్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సదుద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అని ఆయన అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాదు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కంటే మనకి ఏది ముఖ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు లు మండవ మురళి, పల్లపోతు వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఎంఈఓ లు రవిచంద్రబాబు, చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొనిపర్తి రఘు బాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన చేజర్ల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 4)

ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించిన దొనిపర్తి రఘు బాబు కుటుంబ సభ్యులను చేజర్ల పరామర్శించారు. కోవూరు శివాజీ నగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొనిపర్తి దశయ్య మనవడు దొనిపర్తి రఘుబాబు ఇటీవల హైదరబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా,కోవూరులోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశంపార్టీ నాయకులు కే గోపాల్, ఇంటూరి విజయ్, ఇందుపూరు మురళీ కృష్ణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఐదో రోజు కొనసాగిన కానిస్టేబుల్ మహిళ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

మెరిట్ ఆధారంగా పూర్తి పారదర్శకంగా నియామక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. దళారీలు మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా మహిళ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు శనివారం ఉదయం 5 గంటల నుంచి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించారు. ఐదో రోజు 455 మంది మహిళ అభ్యర్థులకు గాను 221 మంది హాజరయ్యి పాల్గొనగా, వీరిలో 114 మంది తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో, పారదర్శకంగా సీసీ కెమెరాల నిఘాలో, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, సాంకేతిక నిపుణుల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. మొదట మహిళ అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలించాక బయోమెట్రిక్స్, ఫిజికల్ మెజర్మెంట్స్ తీసుకుంటారని, పరీక్షలలో భాగంగా 1600మీటర్లు, 100మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించమని, ఎటువంటి పొర పాట్లకు తావులేకుండా ఆధునిక ఆర్ఎఫ్ఐడీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు అభ్యర్తులు వెరిఫికేషన కోసం ఒరిజిన ల్ ధ్రువపత్రాలతో రావాలన్నారు. అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. డబ్బు చెల్లిస్తే ఉద్యోగం ఇస్తామని నమ్మబలికే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, కానిస్టేబుల్ ఉద్యోగం కేవలం ప్రతిభ మరియు సామర్థ్యం ఆధారంగా మాత్రమే లభిస్తుందని, దేహదారుఢ్య పరీక్ష ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మ బలికితే అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. కానిస్టేబుల్ అభ్యర్థులందరికీ మనవి శారీరక దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను ఆధారంగా చేసుకుని టెస్టులకు హాజరవ్వాలని,అలాగే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండాలి. ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్‌రావు, ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, ఆర్ఐలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని శుభ్రపరిచిన సిబ్బంది





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు నెలలో మొదటి శనివారం మనం - మన గ్రంథాలయం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయంలోని అన్నీ విభాగాలు , పుస్తకాలు, ర్యాకులు, పుస్తకాలను క్రమపద్ధతిలో అమ ర్చటం,గ్రంథాలయం పరిసరాలను శుభ్రపరచుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ నెలలో మొదటి శనివారం గ్రంథాలయంలోని విభాగాలను, పుస్తకాలను, పరిసరాలను సిబ్బంది, పాఠకులు అందరూ కలిసి శుభ్రం చేసుకోవటం సంతృప్తినిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, పి ఇమ్మానుయేలు, యస్ యన్ అనిల్ బాబు, పాఠకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంతో పేద విద్యార్థులకు ఉపయోగం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 4)

మండల కేంద్రమైన పెద్దారవీడులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ఎంఈఓ పి.శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ కెవి సుబ్బారెడ్డి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలకు మా వంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలిపారు. గొట్టం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షిన్ బాబు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కళాశాల కావలసిన సౌకర్యాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవిడ మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గుమ్మా గంగరాజు, పెద్దారవీడు ఎంపీటీసీ గొట్టం వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ఇండ్ల రామకృష్ణారెడ్డి, జి.రామనారాయణరెడ్డి, గొట్టం రామకృష్ణారెడ్డి, గొట్టం వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మూడమంచు ఆవులక్క, చెన్నబోయిన చంద్రశేఖర్, బొమ్మల పోయిన శివయ్య, జయరావు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు వైసీపీ జిల్లా కార్యవర్గంలో కందుకూరు నుంచి పలువురు ఎన్నిక

### సీనియర్లకు నెల్లూరు పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత గుర్తింపు

### బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 4)

కందుకూరు నియోజకవర్గంలోని పలువురు సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత గుర్తింపును కల్పిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో నియమించినది. నెల్లూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బిల్లా రమణయ్య, జనరల్ సెక్రెటరీగా తోకల కొండయ్య, సెక్రటరీ ఆర్గనైజర్లుగా పిచ్చిపాటి తిరుపతిరెడ్డి, పరిటాల వీరాస్వామి, సెక్రటరీ యాక్టివి టీలుగా చీమల వెంకటరాజా, పాశం కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధిగా ముప్పవరపు కిషోర్ లను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా వీరి నియమకానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు, జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని పార్టీ కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం కల్పిస్తామని తెలిపారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణ పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 4)

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు సీనియర్ మహిళా వైద్యురాలు డాక్టర్ విజయ కుమారి, మారేపల్లి భవ్యశ్రీ లచే" మహిళల ఆరోగ్య సంరక్షణ" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆడపిల్లలకు వయసుతోపాటు ఏర్పడే అనేక సమస్యల పట్ల అవగాహన కలిగి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తల్లితో, ఉపాధ్యాయునితో చర్చించి ముందస్తుగానే సమస్యలు లేకుండా చేసుకోవాలని డాక్టర్ మారేపల్లి భవ్యశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డిలక్ష్మి, రాధా, డాక్టర్ కొండవీటి రామకోటయ్య, నాగూర్ వలి, కెసిపి వాసు, మస్తాన్ వలి సాంబశివరావు, ఆలేటి కోటేశ్వరరావు, సత్య ప్రసాద్, బంగారు మాణిక్యాల బాబు, ప్రోగ్రాం కన్వీనర్ మారేపల్లి లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సకినా బేగం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం

### డొక్కా సీతమ్మ భోజనం పథకం అభినందనీయం

### పేద విద్యార్థికి ఒక వరం





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు పాల్గొని ప్రారంభించారు. 5 నుండి 18 సంవత్సరాల విద్యార్థులకు మద్యాహ్న భోజనం అందించడం అనేది మంచి పథకం అని ఆయన అన్నారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థి ఆకలి తీరడమే కాకుండా, డ్రాపవుట్స్, హాజరు తగ్గటం వంటి సమస్యలు ఉండవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ కరుణ కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య, హై స్కూల్ హెచ్ఎం రామస్వామి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే తనయుడు ఇంటూరి సందీప్ జన్మదిన వేడుకలు

### సందీప్ జన్మదినం సందర్భంగా మూడు పూటలా భోజనం కల్పించిన జిల్లా టెలికాం బోర్డు సభ్యులు గుర్రం మాల్యాద్రి, రాజ్యలక్ష్మి దంపతులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్లో శనివారం మధ్యాహ్నం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తనయుడు ఇంటూరి సందీప్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో శనివారం మూడు పూటలా భోజనాలను ఉచితంగా అందజేసే సదుపాయాన్ని పట్టణ తెలుగుదేశం సీనియర్ నాయకులు, నెల్లూరు జిల్లా టెలికం బోర్డు సభ్యులు గుర్రం మాల్యాద్రి, రాజ్యలక్ష్మి దంపతులు కల్పించారు. ఉదయం 400 మంది టిఫిన్ చేయగా, మధ్యాహ్నం 600 మంది భోజనం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నంతో పాటు స్వీట్ కూడా పెట్టినట్లు తెలిపారు. తెదేపా నాయకులు పలువురు సందీప్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, శుభాశీస్సులను అందజేశారు. సందీప్ తన జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# అంధుల ఆశాకిరణం లూయిస్ బ్రెయిలీ

### వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 4)

యర్రగొండపాలెం పట్టణంలో ప్రఖ్యాతి బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు స్థానిక జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై.పాలెం ఇన్చార్జి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బ్రెయిలీ అని కొనియాడారు చిన్న వయస్సులోనే చూపును కోల్పోయిన బ్రెయిలీ సృష్టించిన అక్షర లిపి అంధులకు ఆశాకిరణం గా మారిందని తెలిపారు. మండల విద్యా శాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ బ్రెయిల్లీ లిపి వాళ్ళ చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో మంచి హోదాల్లో పనిచేస్తున్నారు అని తెలియచేసారు. ఈ రోజుల్లో ఎలక్ట్రానిక్ బ్రెయిల్లీ వాడుతున్నమంటే దానికి పునాది వేసింది బ్రెయిల్లీ అని మండల విద్యాశాఖ అధికారి టు మల్లు నాయక్ కొనియాడారు. తదనంతరం మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు 15మంది అంధ విద్యార్థులకు బహుమతిగా ఇచ్చిన దుప్పట్లును ఏరిక్షన్ బాబు చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది మరియు మండలానికి చెందిన 67 మంది దివ్యంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా ఇచ్చే రవాణా భత్యం షుమారు 2లక్షలు వారి ఖాతాలకు జమ చేయడం జరిగింది. ఆ మొత్తం నగదును చెక్ రూపంలో విద్యార్థులకు ఏరిక్షన్ బాబు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు, మల్లు నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, నియోజవర్గ రైతు సంఘం అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంత్రు నాయక్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, తోట మహేష్ నాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప రాణి, హెడ్ మాస్టర్ రమాదేవి, గుమ్మా రాజయ్య, ప్రత్యేక ఉపాధ్యాయులు సాదిక్, చెన్నకేశవులు, సురేష్, సీఆర్పీలు, కూటమి నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### జిల్లా పోలీస్ కార్యాలయంలో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఆర్మ్ రిజర్వ్ కార్యాలయం ఆవరణలోని పునరుద్ధరించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనీ, ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణకు సురక్షిత నీరు తీసుకోవడం అవసరమని తెలిపారు. పోలీస్ సిబ్బంది నిరంతరం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సొంత నిధులతో ఈ వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఎస్పీ, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను వినియోగించుకుని సురక్షితమైన నీటిని పొందాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ విధమైన సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, స్వచ్ఛమైన నీటిని సిబ్బందికి అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రజా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జనవరి 4)

రాష్ట్రంలో మీ భూమి మీ హక్కు అనే నినాదంతో గ్రామస్థాయిలో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే ఈ రెవెన్యూ సదస్సులు అని ఆర్డీవో, తడ తాసిల్దార్ శనివారం ఇరకంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తెలిపారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు భూ కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు, రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, వాటిపై వినతుల తీసుకొని పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో వాళ్ల బొమ్మలతో ముద్రించిన పాస్ పుస్తకాలను రద్దుచేసి ప్రభుత్వ రాజముద్రలతో కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల సర్వేయర్, ఆర్ఐ, విఆర్ఓ, వీఆర్ఏ, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధిక లోడు ఆటో వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 4)

కంభం పట్టణంలో అధికలోడు వాహన తనిఖీలు చేశారు కంభం ఎస్సై నరసింహారావు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం నేరమని దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అలాగే డబ్బుకోసం ఆశపడి అధిక లోడు ఆటోలలో వేసుకుంటున్నారని దీనివలన చాలాసార్లు ప్రమాదాలు జరిగాయని అతివేగం ప్రమాదకరమని, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకున్నా, అధిక లోడు ఆటోలో వేసుకున్నా కఠిన చర్యలు తప్పవని ఆటో వాహనదారులకు ఎస్ఐ హెచ్చరించారు. ఫొటో నెం. 60

# రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 4)

రెవెన్యూకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పూర్తి చేస్తామని తహసీల్దార్ శైలేంద్ర కుమార్ అన్నారు. మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శైలేందర్ కుమార్ మాట్లాడుతూ రైతుల భూ హక్కులను రైతులు పొందెందుకు ఆన్లైన్ అడంగల్ లాంటి వాటికి పొరపాట్లకు తావు లేకుండా అలాగే వారి భూములను వారికే చెందాలనే ఉద్దేశంతోనే రెవెన్యూ సదస్సులు ఏం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూములకు సత్వరమే పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దుగ్గెంపూడి కొండారెడ్డి, మండల సర్వేలు గోపాల్ రెడ్డి. వీఆర్వో. గ్రామ సర్వేరు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక వేధింపుల పై స్పందించిన స్టేట్ కమిషన్ బత్తుల పద్మావతి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 4)

బాపట్ల పట్టణం నందు ఒక స్కూల్లో జరిగిన దుర్ఘటనపై స్టేట్ కమిషన్ దృష్టికి వెళ్లగా కమిషన్ సభ్యులు ఉన్నతాధికారులను వివరాలు కోరగా తొమ్మిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను ఆకతాయిలు మానసిక వేధింపులకు గురించేసారని అధికారం తెలిపారు. స్టేట్ కమిషన్ మాట్లాడుతూ అయితే ఈ సంఘటనను సుమోటాగా తీసుకొని స్టేట్ కమిషన్ బత్తుల పద్మావతి విచారణ చేపట్టారు. మూడు రోజులలో సమగ్ర దర్యాప్తు చేసి సమగ్రమైన నివేదికను అందించాలని పోలీస్ శాఖకు, విద్యాశాఖకు,జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 4)

యర్రగొండపాలెం మండల పరిధిలోని కొత్తగోళ్ళవిడిపి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తెమ్మ ఆధ్వర్యంలో ఈసిసిఈ డే కార్యక్రమాన్ని యర్రగొండపాలెం ఐసిడియస్ సిడిపిఓ పద్మావతి, బోయలపల్లి సెక్టార్ సూపర్ వైజర్ కేవి సుబ్బమ్మ ఆదేశాల మేరకు చిన్నారుల తల్లులు, సంరక్షకులతో ఈసీసీఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తెమ్మ ఈ సి సి ఈ కార్యక్రమం పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు చిన్నారులకు ఆట,పాటలతో చక్కని విద్యను బోధిస్తామని అన్నారు అంగన్వాడి కేంద్రంలో రెండున్నర నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని చిన్నారుల తల్లులకు,సంరక్షకులకు క్షుణ్ణంగా వివరించారు. అంగన్వాడి కేంద్రంలో చేర్పించిన చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సిహెచ్ఓ డాక్టర్ వి రాజేష్, ఏఎన్ఎం పుల్లమ్మ, అంగన్వాడీ ఆయా నాగేశ్వరి, ఆశవర్కర్ శారమ్మలతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# ప్రతి విద్యార్థికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అభినందనీయం

### వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 4)





యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రారంభించారు. 5 – 18 సంవత్సరాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థి ఆకలి తీరడమే కాకుండా, డ్రాపవుట్స్, హాజరు తగ్గటం వంటి సమస్యలు ఉండవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు, మల్లు నాయక్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, మంత్రు నాయక్, ఒంగోలు ఆదిరెడ్డి ,పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కాపురం తహసీల్దార్ చిరంజీవికి రెండో సారి ప్రశంస పత్రం అందజేసిన సబ్ కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 4)

రాష్ట్ర ప్రభుత్వం వారు అమలుచేస్తున్న రెవెన్యూ శాఖకి సంబంధించిన సేవలు ను ప్రజలకు చేరువయ్యే విధానములో మార్కాపురం సబ్ కలెక్టర్ ఒక నూతన విధానాన్ని డివిజన్‌లో ప్రవేశపెట్టారు. ఒక మాసంలో ఎవరైతే అన్ని సర్వీసెస్ లో ముందంజలో ఉండి ప్రజలకు సేవ చేస్తారో వారిలో డివిజన్ లో ఒక తహసీల్దార్ కి బెస్ట్ అవార్డు ప్రకటించారు. అందులో భాగంగా నవంబర్ మాసానికి గాను మొదటగా మార్కాపురం తహసీల్దార్ చిరంజీవిని ఎంపిక చేసి బెస్ట్ తహసీల్దార్ అవార్డు ను అందజేశారు. నవంబర్ మాసానికి కూడా ఉత్తమ తహసీల్దార్ గా మార్కాపురం తహసీల్దార్ కె చిరంజీవిని ఎంపిక చేసి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



Certificate of Merit
ప్రశంసా పత్రం

Sri K.CHIRANJEEVI, TAHSILDAR, MARKAPUR

in recognition of your exemplary performance and contribution to the REVENUE Department in MARKAPUR Division for the month of December, 2024, this certificate is bestowed upon you.

Your inspiring work is highly appreciated.

Place: Markapur
Date: 01.01.2025

Sri B.Sahadhith Venkat Trivinag, I.A.S.,
Sub Collector & Sub Divisional Magistrate
Markapur Division, Prakasam District

# ఘనంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 4)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉలవపాడు తహసీల్దార్ లావణ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి, మండల విద్యా అధికారి రమణయ్య, జి వి ఎస్ ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, గత 3 సంవత్సరాలుగా కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించిన ఆక్వా హ్యాచరీ యాజమాన్యాల తరపున శుబ్బుజీ, కళాశాల చరిత్ర అధ్యాపకులు మరియు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీచంద్, ప్రకాష్ విద్యార్థులకు ఈ పథకం గురించి వివరించారు. అనంతరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ కనబరచిన సీనియర్ ఎంపీసీ సాల్మన్ రాజు, సీనియర్ బైపీసీ ఆకాంక్ష, సీనియర్ సీఈసీ ప్రవీణ్, అత్యధిక హాజరు శాతం వచ్చిన సీనియర్ ఎంపీసీ పూజ, ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ప్రతిభ కనబర్చిన జూనియర్ సీఈసీ రోహిత్, అభిరామ్‌లకు ఎంఆర్వో,ఎండీవో, ఎంఈవో ప్రిన్సిపాల్‌లు మొమెంటో లను బహూకరించారు. తదనంతరం ఎంఆర్వో, ఎండీవో, ఎంఈవో ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించటం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంను పురస్కరించుకొని కళాశాల ఆవరణలో, పరిసరాలలో పిచ్చి గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి, శుభ్రపరచిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులను సిబ్బంది అభినందించారు.







# పేద విద్యార్థులకు డిజె చారిటబుల్ ట్రస్ట్ అండ

## ఐదో తరగతి చదివే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కుమార్తెలు
## అనీషా లక్ష్మి, తనూజా లక్ష్మి వెల్లడి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

పేదరికంతో చదువు మధ్యలోనే ఆపకుండా ఉండేందుకు పేద మెరిట్ విద్యార్థులను డిజె చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సహించనున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూజా లక్ష్మి వెల్లడించారు. తమ తండ్రి పేరున చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద మెరిట్ విద్యార్థులకు ఆసరాగా ఉండాలని నిర్ణయిం చినట్లు వివరించారు. ఒంగోలులోని తమ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను అనీషా లక్ష్మి, తనూజా లక్ష్మి వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదివే విద్యార్థులకు ఒంగోలు బైపాస్ రోడ్డులోని శ్రీ హర్శిణి డిగ్రీ కాలేజిలో ఉదయం పది గంటలకు టెస్ట్ నిర్వహించనున్నట్లు దామచర్ల కుమార్తెలు తెలిపారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైమరీ వరకు చదివించి, మాన్పించడం ద్వారా డ్రాప్ ఔట్స్ పెరుగుతున్నాయని, డ్రాప్ ఔట్స్ తగ్గించేందుకు డిజే చారిటబుల్ ట్రస్టు ద్వారా స్కాలర్ షిప్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. టెస్ట్ ద్వారా తొలి విడతగా 50 మంది పేద మెరిట్ విద్యార్థులను తమ ట్రస్ట్ ద్వారా వారు కోరుకున్న పాఠశాలల్లో పదో తరగతి వరకూ చదివిస్తానమని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రస్తుతం ఐదో తరగతి చదివే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అనీషా లక్ష్మి, తనూజా లక్ష్మి కోరారు.



# ఓఎస్ఎఫ్ సెంటర్ ప్రారంభం
# సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

## డిఆర్‌డిఏ, వెలుగు ప్రాజెక్టు డైరక్టర్ తేళ్ళ రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 4)

పొదిలి పట్టణంలోని బెల్లంకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు వన్ స్టాప్ ఫెసిలిటీ (ఓ.ఎస్.ఎఫ్) సెంటర్‌ను శనివారం డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్టు డైరక్టర్ తేళ్ళ రవికుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ పి రమేష్, పొదిలి నగర కమిషనర్ శ్రీనివాసరావులు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవి కుమార్ మాట్లాడుతూ వన్ స్టాప్ ఫెసిలిటీ సెంటర్‌ను పొదిలి, కొనకనమిట్ల రెండు మండలాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఒక్కొక్క మండలానికి 150 మంది చొప్పున ఎంటర్ ప్రన్యూర్ టార్గెట్‌గా ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నవారు వారి కుటుంబ సభ్యులు ఎంటర్‌ప్రైజెస్ పెట్టుకోవడానికి అర్హత ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ఇంటికి ఒక ఎంటర్ పెన్యూరు ఉండే విధంగా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దానికి ఈ రెండు మండలాలకి మంచి అవకాశాలు వచ్చాయని తెలియజేశారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా స్త్రీ నిధి ద్వారా బ్యాంకు లింకేజి ద్వారా, ఓఎస్ఎఫ్ ద్వారా ఫండ్ లభిస్తుందన్నారు. దీనిని ఉపయోగించుకొని మంచివి, పెద్దవి యూనిట్స్ నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి డేవిడ్, మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ ఓ సుధాకర్, బిపిఎం ఒఎస్ఎఫ్ బి సుబ్బారావు, పొదిలి, కొనకనమిట్ల ఎపిఎంలు కే గోపాలకృష్ణ, బి సుధాకర్, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, ఓఎస్ఎఫ్ మేనేజ్మెంట్ కమిటీ మెహరున్నిస, ఈశ్వరమ్మ, డిటిఈ కృష్ణారెడ్డి, అకౌంటెంట్ శ్రీదేవి, బిటిసిలు, బీడీఎస్పీలు, విఓఏలు పాల్గొన్నారు.









# పౌష్టికాహారంతోనే ఉత్తమ ఫలితాలులి

## మంచి ఆరోగ్యంతోనే మెరుగైన విద్య
## భోజన పథకం టీడీపీ అమలు చేస్తే... వైసిపి నిలిపి వేసింది
## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు
## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం
## ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సంతమాగలూరు, జనవరి 4)

విద్యార్థి దశలో ఏటువంటి ఇబ్బందులూ కలుగకుండా, పౌష్టికాహార లోపం లేకుండా కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా సంతమగలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన, ఆహార నాణ్యత గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో రాజీ పడకుండా కాలేజీ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు, వారి బంగారు భవిష్యత్ కు బాసటగా వుండే విధంగా... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్న ఆలోచన మంత్రి లోకేష్ దే అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తెలుగుదేశం అమలు చేస్తే... వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం భోజన పథకాన్ని నిలుపుదల చేసి విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ప్రతి ఒక్కరికీ ఇబ్బందులు లేని విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతో... డ్రాప్ ఔట్స్ కూడా తగ్గే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యార్థులతో ఆత్మీయ సంభాషణ....

విద్యార్థులతో కలసి విద్యార్థిగా మారిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, తన కాలేజ్ రోజులను జ్ఞప్తికి తెచ్చుకుంటూ విద్యార్థులతో సరదాగా సంభాషించారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కాలేజీల్లోనూ సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు కూడా ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించాలని వారిని ఉత్సాహ పరిచారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాలల్లో ఫెయిల్యూర్స్ పర్సంటేజ్ తగ్గి విద్యార్థిని విద్యార్థులు 100 శాతం ఉతీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

వాటర్ ప్లాంట్, ల్యాబ్‌లు అందుబాటులోకి...

విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆత్మీయ సంభాషణ సందర్భంగా కొందరు విద్యార్థులు తమకు సరైన తాగునీటి వసతి లేదని, అదే విధంగా ప్రాక్టికల్స్ చేసుకోవడానికి ల్యాబ్ సౌకర్యం కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ 10 రోజుల్లో యుద్ధప్రాతిపదికన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అసంపూర్తిగా వున్న 8 గదుల నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అవసరమయ్యే ల్యాబ్స్ ను వెంటనే అందుబాటులోకి తేవాలని సూచించారు.

భూ సమస్యలన్నీ పరిష్కార మవ్వాల్సిందే...

భూ సమస్యలు పరిష్కరించి ప్రతి అర్జీ దారునికి న్యాయం చేస్తామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా సంతమాగలూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన భూ సంబంధిత అవకతవలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. అధిక సంఖ్యలో వచ్చిన బాధితులు గత ప్రభుత్వ తప్పుడు, అనాలోచిత నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్నామని, తమ భూ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి బాధితులకు న్యాయం చేసే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీ పరిష్కారం అవ్వాలన్నారు.

పంచాయితీల నిధులు పక్కదారి పట్టకూడదు....

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయితీల నిధులలో అవకతవకలు జరుగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల మీద దృష్టి సారించి, గ్రామాలు పరిశుభ్రంగా వుండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి వినతినీ నిశితంగా పరిశీలించి బాధితులందరికీ న్యాయం జరిగేలా చూడాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నేతలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




# సిఐ భీమా నాయక్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఆకుపాటి




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)

పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు టిడిపి యువ నాయకులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి లక్ష్మణ్ పుప్పాల రామ్మూర్తి, చాంద్బాషా పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 4)

నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని 42వ డివిజన్ కార్పొరేటర్ కరీముల్లా ఆధ్వర్యంలో 42 వ డివిజన్ వై సి పి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న ఎరిక్షన్ బాబు

## కుట్ర పూరిత రాజకీయాలు తగవు
## మండల బీసీ నాయకుడు కొండ గురువయ్య ఆవేదన

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 4)



యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని బీసీ నాయకులు మూధమంచు కొండ గురువయ్య మండిపడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో ఉన్న నాయకులను కార్యకర్తలను అన్ని విధాలుగా కలుపుకొని కులాలు వర్గాలు బేధాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు కొనసాగిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఒంటెద్దు పోకడలు చేయకుండా ప్రతి గ్రామంలో పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని పోయే మనసున్న వ్యక్తి ఇన్చార్జి అని ఆయన అన్నారు. గత రెండు రోజుల క్రితం కొంతమంది పార్టీలో ఉంటూ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు పై అబండాలు వేయటం సరికాదని హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తివంచనతో తో కృషి సంగతి మీకు తెలియదా అన్నారు. కుల మత బేధాలు లేకుండా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గంలో పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఇన్చార్జి ఎరిక్షన్ బాబు పై ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలు ఓర్చలేక అబండాలు సృష్టించుతున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నియోజకవర్గాలలో మండలాలలో గ్రామాలలో బీసీలకు,ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే విధంగా పనిచేస్తున్నారన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ అంటేనే రాష్ట్రంలో వైసిపి కంచు కోట అలాంటి నియోజకవర్గంలో ఇన్చార్జి ఎరిక్సన్ బాబు ఐదు సంవత్సరాలు కష్టపడి ఒకప్పుడు వైసీపీ 30 వేల మెజార్టీ వచ్చిందన్నారు. ప్రస్తుతం ఆమెజారిటీ 5వేలకు తీసుకువచ్చిన ఘనత ఎరిక్షన్ బాబు అన్నారు.

నియోజకవర్గంలో ఆయన ప్రతి గ్రామం తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకొని ఆయన సాయిశక్తుల వరకు సహకారం అందించాడన్నారు. కొంతమంది వ్యక్తులు ఆయన మీద అభండాలు వేయడం మానుకోవాలి అన్నారు. ఈ అబండాలు ఇంతటితో ఆపకపోతే మేమంతా కలిసి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎరిక్షన్ బాబు

### నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఇన్చార్జి పై అభండాలు వేస్తున్నారు
### బద్విడు గ్రామ యూనిట్ మాజీ డీలర్, నాయకులు కంచర్ల చిన్నతిరిపాల గౌడ్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 4)
యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గ్రామ యూనిట్ మాజీ డీలర్ కంచర్ల చిన్నతిరిపాల గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో ఉన్న నాయకులను కార్యకర్తలను అన్ని విధాలుగా కలుపుకొని పోయి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు కొనసాగిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఒంటెద్దు పోకడలు చేయకుండా ప్రతి గ్రామంలో పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని పోయే మనసున్న వ్యక్తి ఇన్చార్జి అని ఆయన అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గంలో పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఇన్చార్జి ఎరిక్షన్ బాబు పై ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలు ఓర్చలేక అబండాలు సృష్టించు తున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నియోజకవర్గాలలో మండలాలలో గ్రామాలలో బీసీలకు ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే విధంగా పనిచేస్తున్నారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం అంటేనే రాష్ట్రంలో వైసిపి కంచుకోట అలాంటి నియోజకవర్గంలో ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఐదు సంవత్సరాలు కష్టపడి ఒకప్పుడు వైసీపీ 30 వేల మెజార్టీ వచ్చిందన్నారు. ప్రస్తుతం ఆమెజారిటీ 5వేలకు తీసుకువచ్చిన ఘనత ఎరిక్షన్ బాబు అన్నారు. నియోజకవర్గంలో ఆయన ప్రతి గ్రామం తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకొని ఆయన సాయిశక్తుల వరకు సహకారం అందించాడన్నారు. కొంతమంది వ్యక్తులు ఆయన మీద అభండాలు వేయడం మానుకోవాలి అన్నారు.

# ఎస్సీ ఉప కులాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాలి

### అధికారులకు సూచించిన
### ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 4)
శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ జిల్లా స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఉపకులాల వారీగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, సాంఘిక, రాజకీయంగా ఎస్సీ ల స్థితిగతులను అందజేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ఫలాలు ఉప కులాల వారందరికీ సమానస్థాయిలో అందాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, కమిషన్ జిల్లాలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. తొలుత ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆత్మీయ స్వాగతం పలికిన అనంతరం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్ వారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ ఉద్దేశాలను చైర్మన్ వివరిస్తూ రిజర్వేషన్ ప్రయోజనాలు అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి రాష్ట్రాలు షెడ్యూల్ కులాలను ఉప వర్గీకరించవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను నియమించిందన్నారు. ఇందులో సాంఘిక, ఆర్థిక, విద్యా పరంగానే కాకుండా రాజకీయంగా కూడా షెడ్యూల్డ్ కులాల స్థితిగతులను పరిశీలన చేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాల షెడ్యూల్ కులాల లబ్ధిదారుల్లో ఉపవర్గాలను కూడా పరిశీలించవలసి ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలలో 59 ఉప కులాల వారున్నారని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 45 కు పైగా ఉప కులాల వారున్నారని తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉండడంతో, ఆ ప్రాంతం నుండి అరవ మాలల పేరుతో కొందరు మన రాష్ట్రంలో స్థిరపడిపోయారన్నారు. సామాజిక , ఆర్థిక ప్రొఫైల్ ఆధారంగా ఉపకులాల వర్గీకరణను పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా స్వయం సహాయక గ్రూపులు, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారుల్లో ఉప కులాల వివరాలను సమర్పించాల్సిందిగా డి ఆర్ డి ఏ పథక సంచాలకులను ఆదేశించారు. అలాగే హౌసింగ్ లబ్ధిదారుల్లోని ఉప కులాల వివరాలను కూడా సమర్పించాలన్నారు. అదేవిధంగా రాజకీయపరంగా ఉమ్మడి జిల్లాలోని జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తదితర పదవుల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలను సమర్పించాల్సిందిగా జెడ్పి సీఈవో , డిపిఓ లను ఆదేశించారు. అదేవిధంగా వివిధ వర్గాలు వారి వినతలను పరిశీలించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కమిషన్ వారు కోరిన విధంగా వివిధ శాఖల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలు, అలాగే వివిధ పథకాల లబ్ధిదారుల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలతో కూడిన సమగ్ర నివేదిక అందజేయవలసిందిగా జిల్లా అధికారులకు సూచించారు. తొలుత ఆర్ అండ్ బి అతిథి గృహంలో కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎఎస్పీ సౌజన్య, డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి లతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి భూముల్లో చెట్లు తొలగింపు

### ఈవో గిరిరాజు నరసింహ బాబు





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)
పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు అయ్యప్ప నగర్ నందుగల 329/2 సర్వే నంబర్ లోని శ్రీ మదన వేణుగోపాలస్వామి శ్రీవల్లి సమేత భుజంగేశ్వర స్వామిల భూమి ఆంజనేయ స్వామిలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం పానకాలరావు ఆదేశాలతో జెసిబిల సాయం తో చిల్ల చెట్లను తొలగించి శుభ్రం చేసినట్లు ఈవో గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో గిరిరాజు నరసింహబాబు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటల విధానం పాటిస్తే ఆదాయం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 4)
మండలంలోని హాజీపురం గ్రామంలో శనివారం డిస్ట్రిక్ట్ నుంచి డీపీఎం ఎం సుభాషిణి వచ్చారు. వరి తర్వాత వేసే రాగి పంటలో కూడా ఏక పంట కాకుండా పాలు పంట విధానం పాటించాలని, రాగిలో ఆవాలు, కాలిబాటలలో మొక్కజొన్న, సజ్జ, ప్రొద్దుతిరుగుడు, జొన్న, వేయాలని, మోడల్‌కి ఒక ఐసీఆర్పీ ఫీల్డ్‌లో వేయించటం జరిగింది. ఈ పలుపంటల విధానం పాటిస్తే ఆదాయం వస్తుంది, భూమి సారవంతమవుతుందన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

### రెవిన్యూ సదస్సులో భూ సమస్యల బాధితులే ఎక్కువ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 4)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని మార్కాపురం సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాద్ పేర్కొన్నారు. శనివారం మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ కి సంబంధించి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులకు హాజరవుతూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవడం జరుగుతోందన్నారు. ఆన్లైన్ మోటేషన్స్ కోసం ఎక్కువగా అర్జీలు ఇచ్చిన రైతుల కు పరిష్కారం చూపుతామని అన్నారు. ఇప్పటివరకు జరిగిన పలు రెవెన్యూ సదస్సుల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెవెన్యూ సంబంధించి అనేక మంది రైతులు తమ సమస్యలపై అర్జీల రూపంలో ఇవ్వగా వాటిని అధికారులు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం తాసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ భూ సమస్యల్లో ఎక్కువగా పేర్ల తప్పు ఒకరు భూమి ఇంకొకరి పేరు మీదికి ఆన్లైన్ చేసుకున్నారని వినతులు చేస్తున్న రైతులు, ఆన్లైన్ మోటేషన్స్ కొసం ఎక్కువగా అర్జీలు ఇచ్చిన రైతులకు, సకాలంలో ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతా మని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అధికారులను రైతుల ముంగిటకే పంపడం జరుగుతోందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్విని చేసుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, మండల సర్వేలు సంజీవరావు, విఆర్ఓ వెంగల్ రెడ్డి, భాష రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 4)
మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ విద్యార్థుల ఆకలి తీర్చేందుకు పథకం నిర్విరామంగా నిర్వర్తించేందుకు చర్యలు చేపడతుందన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులురెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రామలక్ష్మి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్స్‌పాల్ కరీమూన్ బీబీ, కమీషనర్ పి శ్రీనివాసులు, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్ (చినబాబు), మండల పార్టీ అధ్యక్షుడు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్, నాయకులు ముల్లా రబ్బానీ, ముల్లా గౌస్ భాష, ముల్లా గౌస్ భాష(పండు), షేక్ మౌలాలి, షేక్ జిలాని భాష, ధార రమేష్, వెంకట్రావు, బీవీ రెడ్డి, మెహరున్నీసా, వెలిశెట్టి సురేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# వైవి సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 4)
హైదరాబాద్‌లో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. వైవిని కలిసిన వారిలో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్, ఏ 1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, పార్టీ నాయకులు, ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మేడా వెంకట బద్రీనాథ్ ఉన్నారు.



# నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 4)
నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కెవిఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ముఖ్య అతిథిలుగా పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని,పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దోహదపడతాయని, స్వచ్ఛమైన గాలి అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి రక్షించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిఎల్‌డిఓ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ హనుమంతరావు,మున్సిపాలిటీ కమిషనర్ డానియేల్ జోషఫ్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మాజీ ఎంపిపిఎన్ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ పిఏ వెంకటేశ్వర్లు వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 4)
ఒక్క సంవత్సరం క్రితం ఇదే రోజున జరిగిన యాక్సిడెంట్‌లో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పిఏ వెంకటేశ్వర్లు మరణించిన విషయం తెలిసిందే. వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని క్యాన్సర్ హాస్పిటల్‌లో శనివారం అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం క్యాన్సర్ హాస్పిటల్లోని బాధితులు, పేషంట్ అటెండర్లకు అన్నదానం చేయడం జరిగింది. ఇందులో వెంకటేశర్లు సతీమణి లక్ష్మి పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించండి మీ ప్రాణాలు కాపాడుకోండి

## బాపట్ల పట్టణ సీఐ అహ్మద్ జానీ





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 4)
ట్రాఫిక్ రూల్స్ పాటించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి,దయచేసి తలకు హెల్మెట్ ధరించకుండా ఎవరు వాహనాన్ని నడపకండి ప్రమాదాల బారిన పడి ప్రాణాలపైకి తెచ్చుకోకండని బాపట్ల పట్టణ సీఐ అహ్మద్ జానీ సూచించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి. హెల్మెట్ దరిద్దాం కుటుంబానికి అండగా ఉందాం. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం,నిర్లక్ష్యం వద్దు హెల్మెట్ ముద్దు,కొంచం ఆలోచించండి హెల్మెట్ ధరించండి, ప్రమాద జరిగిన సమయంలో కేవలం హెల్మెట్ లేని కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. నిర్లక్ష్యం వహించకుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించాలని మనవి చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ పోలీసులు పాత బస్టాండ్ వద్ద హెల్మెట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సీఐ అహ్మద్ జానీ, ఎస్సై విజయ్ కుమార్ వాహనదారులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ అహ్మద్ జానీ మాట్లాడుతూ హెల్మెట్‌లు తలకు రక్షణ కవచంగా పనిచేస్తాయి, తలకు తీవ్రమైన గాయాలు మరియు మరణాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి అని పేర్కొన్నారు, హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. ఇదిలా ఉండగా, హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

# విద్యార్థికి విద్యతోపాటు, పౌష్టికాహారం

## టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 4)
నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రం అంతట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభించి ప్రతి విద్యార్థికి విద్యతోపాటు, పౌష్టికాహారాన్ని అందించే మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు హయాంలో తీసుకువచ్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని, గత వైసీపీ ప్రభుత్వం తొలగించింది, అయితే నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నేడు విద్య శాఖ మంత్రి తిరిగి మరల డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టిడిపి నాయకులు రాపూరు శేఖర్, పముజుల గోపాలయ్య, అన్నం సుధాకర్ గౌడ్, సౌత్ మోపూర్ నీటి సంఘం చైర్మన్ తుళ్లూరు రామయ్య, భాస్కర్, సౌత్ మోపూర్ నీటి సంఘం వైస్ చైర్మన్ అశోక్, వెంకయ్య, వెంకటేశ్వర్లు, తిప్పన కామాక్షయ్య, నరసయ్య, సుధాకర్, పముజుల రాజేష్, సునీల్, విజయ్ భారత్, రాపూరు రవి, దొబ్బగుంట వెంకటేశ్వర్లు, వెలసిరి మస్తాన్, గిరి, శివ , వంగపూడి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అహంకారాన్ని, కామక్రోధాలను తొలగించిన నాడే భగవత్ సాక్షాత్కారం

## టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)
మనిషిలో ఉన్న అహంకారాన్ని, కామక్రోధాలను తొలగించిన నాడే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ధనుర్మాసం సందర్భంగా సంతపేట సాయిబాబా మందిరంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ పాశురంలో లక్ష్మీనారాయణుడిని మేల్కొలిపే సన్నివేశాన్ని అద్భుతంగా గోదాదేవి రచించిందన్నారు. మనోవాక్కాయ కర్మలుగా, ఎటువంటి ఫలాపేక్ష లేకుండా చేసే భగవంతుడి ఆరాధన సత్ఫలితాలనిచ్చి కోరిన కోర్కెలు తీరుస్తుందన్నారు. వ్రతాలలో తిరుప్పావై వ్రతం కామధేనువు లాంటిదని చెప్పారు. వ్రతసాధనాలుగా ఈ పాశురంలో అమ్మవారు విసనకర్ర, అద్దం గురించి వివరించిన వేద భాష్యానికి సూచికంగా భక్తులకు వీటిని అందజేశారు. 13వ తేదీ భోగి వరకు తిరుప్పావై ప్రవచనం కొనసాగుతుందని అండాళ్‌గోష్ఠి నిర్వాహకురాలు కుమారి తెలిపారు. కార్యక్రమంలో అర్చకస్వాములు సుధాకర్, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అళహరి చెంచలరావు తెల్లవారుజామున వచ్చి తిరుప్పావై గోష్ఠిలో పాల్గొనే మహిళా భక్తులను అభినందించారు.







# ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 4)
కంభం మండలం హజరత్ గూడెంలో శనివారం విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వల్లంశెట్టి సుదీర్ (24) కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుధీర్ తల్లి వల్లంశెట్టి చిన్నాదేవి అంగన్వాడీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తూ పనిమీద ఇంటికి వచ్చి ఉరివేసుకొని కుమారుడుని చూసి కుటుంబ సభ్యుల సహాయంతో యువకుడిని హుటాహుటిన కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆ యువకుడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈడే కార్యక్రమం

## సిడిపిఓ టి అరుణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 4)
మండల పరిధిలోని వీరేపల్లి సెక్టర్ నందు వీరేపల్లి 1 అంగన్వాడి సిడిపిఓ ఆదేశాలు మేరకు శనివారం ఈసీసీ ఈ డే (పూర్వ బాల్య రంభ సంరక్షణ మరియు విద్య) జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలచే అంకెలు, అంకెలతో పాటలు, ఆటలు ఆడించడం జరిగింది. పిల్లలచే క్రియేటివిటీ యాక్టివిటీస్ జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు కలిగే చిన్న కండరాల పెద్ద కండరాల అభివృద్ధిలు భాషాభి వృద్ధుల గురించి తెలుగులోకి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి .అరుణ ,సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి ,పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని భీమవరం సెక్టార్, కరేడు సెక్టార్లలో ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు.








# కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసిన మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)
విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.



# పారిశుద్ధం పై ఉపేక్షించేది లేదు

## పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి

## టిడిపి నాయకులు మెంటా నరసింహారావు

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 4)
పామూరు పట్టణంలో పారిశుద్ధంపై ఉపేక్షించేది లేదని పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి , నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం డి వి పార్కులోని పంచాయతీ సిబ్బందితో కలిసి పార్కులోని మొలసిన పిచ్చి మొక్కలను చెత్తాచెదారమును శుభ్రం చేయించారు పట్టణంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.









# 29 డివిజన్, గాంధీ నగర్‌లో 8వ రోజు ప్రారంభమైన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 4)
నెల్లూరు రూరల్ పరిధిలోని 29వ డివిజన్, గాంధీ నగర్ ముస్లిం మైనారిటీ ప్రాంతంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుటున తిలకం దిద్దారు మహిళలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒకరికి తెలియజేస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.

